www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 16 ఆగస్టు 2023



ఆకట్టుకున్న నగరపాలక సంస్థ శకటం

తిరుపతి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించిన శకటానికి జిల్లాస్థాయిలో రెండో బహుమతి లభించింది. పోలీసు పెరేడ్‌గ్రౌండ్లో మంగళవారం నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, జాయింట్‌కలెక్టర్ బాలాజీ చేతుల మీదుగా రెండో బహుమతిని కమిషనర్ హరిత అందుకున్నారు


ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో



ఉత్తమ శకటం



షార్‌లో...

స్వాతంత్ర్య స్ఫూర్తి.. ఊరంతా 'దేశభక్తి'ని నింపింది.. ఎక్కడ చూసినా మువ్వన్నెల జెండా రెపరెపలతో, దేశభక్తి గేయాలతో మార్మోగింది.. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లోనూ, స్కూళ్లలోనూ, కార్పొరేట్ సంస్థల్లోనూ, తిరుమల తిరుపతి దేవస్థానంలోనూ, షార్‌లోనూ జెండా ఆవిష్కరణలతో పండుగ వాతావరణం కనిపించింది.బాలోత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలను నిర్వహించి మెమెంటోలు అందజేశారు. సిఐటియు ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. జిల్లా అధికార యంత్రాంగానికి, టిటిడిలోనూ ఉత్తమ పురస్కారాలను అందజేశారు. తిరుపతి ఎంఆర్‌పల్లిలో దండిమార్చ్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. నగర పాలక సంస్థ శకటం అందరినీ ఆకట్టుకుంది.



తిరుపతి పరేడ్ గ్రౌండ్‌లో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

స్వాతంత్ర్య స్ఫూర్తి...

ఊరంతా... 'దేశభక్తి'..!

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, తిరుపతి సిటి

పోలీసు పరేడ్ మైదానంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి హాజరై గౌరవ వందనం స్వీకరించారు. విశిష్ట అతిథులుగా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, మేయర్ శిరీష, జెసీ బాలాజీ, కమిషనర్ హరిత హాజరయ్యారు. నారాయణస్వామి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్, జాతిపిత మహాత్మాగాంధీ, నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ వల్లభాయి పటేల్‌వంటి ఎందరో అమరవీరులు చేసిన త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. గత ఏడాది ఏప్రిల్ 4న 34 మండలాలుగా, నాలుగు రెవెన్యూ డివిజన్లతో, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల శ్రీవారి పాదాల చెంత తిరుపతి జిల్లా ఏర్పాటయ్యిందన్నారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాలోని అధికార యంత్రాంగానికి ఉత్తమ సేవా, సేవా పథకాలను, ప్రశంస పత్రాలను అందించి, అభినందించారు. అదనపు ఎస్పీలు వెంకటరావు, కులశేఖర్, విమల కుమారి, ముని రామయ్య, ఏఆర్ లక్ష్మీనారాయణ, డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీహరి పాల్గొన్నారు.

ఎంతోమంది త్యాగాలు, బలిదానాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చిందని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని తిరుపతి సామవాయి మార్గంలో వంద అడుగుల ఎత్తయిన జెండా స్తంభంతో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపి గురుమూర్తి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి, ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డి అతిథులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




పేదలకు అన్నదానం

తిరుపతి సిటి : కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో 77వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పేదలకు వస్త్ర, అన్నదానం నిర్వహించారు. స్థానిక గాంధీ రోడ్ లో జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్షులు పిసి రాయల్, భాను ప్రకాష్ రెడ్డి, రుద్రరాజు శ్రీదేవి, కొత్తపల్లి అజయ్ కుమార్, బండి మధుసూదన్ రావు పాల్గొన్నారు.



స్విమ్స్‌లో... స్విమ్స్ సమగ్రాభివద్ధికి టిటిడి అన్ని చర్యలు ప్రారంభించిందని జేఈవో, స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి సదాభార్గవి తెలిపారు. మంగళవారం ఉదయం స్విమ్స్ శ్రీ పద్మావతి మెడికల్ కళాశాల మైదానంలో జరిగిన భారత 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్విమ్స్ అభివద్ధి చేసేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా ఈ ఏడాది మే 25న అప్పటి ఛైర్మన్ సుబ్బారెడ్డి శ్రీబాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ కోసం మూడు దశల్లో రూ.211 కోట్లు కేటాయించారన్నారు. నాలుగు సూపర్ స్పెషాలిటీ విభాగాల కోసం 150 కోట్ల రూపాయలతో కొత్త బ్లాక్ నిర్మించనున్నట్లు తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన 25 మంది వైద్యులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు, మెడల్స్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శరణ్ బి సింగ్, డీన్ డాక్టర్ అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణ బిట్ల, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, కా లేజ్ ఆఫ్ ఫిజియోథెరఫీ ప్రిన్సిపల్ డాక్టర్ మాధవి పాల్గొన్నారు.



రేణిగుంట అమరరాజా విద్యాలయంలో.... ముఖ్య అతిథిగా విచ్చేసిన అమర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గౌరినేని రమాదేవి మాట్లాడుతూ 2023 స్వాతంత్ర్య దినోత్సవ థీమ్ "నేషన్ ఫస్ట్, ఆల్వేస్ ఫస్ట్ ఇది భారతీయులందరికీ వారి వ్యక్తిగత భేదాలతో సంబంధం లేకుండా దేశానికి మొదటి స్థానం ఇవ్వడం ఈ థీమ్ ఉద్దేశం అన్నారు. గత ఏడాది మొదటి ఐదు స్థానాలు సాధించిన 10వ తరగతి విద్యార్థులకు నగదు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గ్లోరి దేవప్రియ, ఉప ప్రధానోపాధ్యాయురాలు జయంతి పాల్గొన్నారు.



ఎస్‌పిడిసిఎల్‌లో... వినియోగదారుల సేవల కోసం రోబోకాల్ టెక్నాలజీ అందుబాటులోకి వస్తుందని సిఎండి కె.సంతోషరావు తెలిపారు. 78వేల వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరైనట్లు తెలిపారు. సంస్థ పరిధిలో ఆన్లైన్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపు 55.76 శాతానికి చేరుకుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు వి.ఎన్. బాబు, ఎన్.వి.ఎస్. సుబ్బరాజు, కె. శివప్రసాద రెడ్డి పాల్గొన్నారు.

'శ్రీ సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్‌కు



డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అత్యుత్తమ సేవల గుర్తింపుకు గాను, ఉత్తమ సేవా పురస్కార పత్రాన్ని డిప్యూటీ సీఎం నారాయణస్వామి , ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం , కలెక్టర్ వెంకట్రామిరెడ్డి చేతులు మీదుగా శ్రీ సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ డైరెక్టర్లు డాక్టర్ సుధారాణి, డాక్టర్ సుకుమార్ లు అందుకున్నారు

■ లైన్స్‌క్లబ్బు ట్రెజరర్ వినోద్ వెంకటాచలం విద్యార్థులకు బహుమతులు ఉచితంగా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్బు సెక్రటరీ ముబారక్ భాషా ,ట్రెజరర్ వినోద్ వెంకటాచలం. సభ్యులు: రాజేంద్రప్రసాద్ ,ఎంఆర్ చంద్ర పాల్గొన్నారు.



■ తిరుపతి సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో 377 దుప్పట్లను, చీరలను రుయా, ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో అందజేశారు. రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు పాల్గొన్నారు.

శ్రీహరికోట షార్‌లో... స్పేస్ సెంట్రల్ స్కూలు మైదానంలో డైరెక్టర్ రాజరాజన్ ఆర్ముగం జెండా ఆవిష్కరించారు. సిఐఎస్‌ఎఫ్ పోలీసు బృందం అందజేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. పిరమిడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. గడిచిన ఏడాదిలో షార్ నుంచి ఎనిమిది కీలకమైన రాకెట్ ప్రయోగాలు ప్రయోగించినట్లు తెలిపారు. ఈ వేడుకల్లో కంట్రోలర్ శ్రీనివాసులు రెడ్డి, సిఐఎస్‌ఎఫ్ కమాండెంట్ రేఖ నంబియార్, గ్రూప్ డైరెక్టర్ గోపికష్ణ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి (మంగళం) : అంబేద్కర్ కాలనీలో ఎంఎల్‌ఎ కార్యాలయం వద్ద వైసిపి డివిజన్ అధ్యక్షులు ప్రళయకావేరి నారాయణరెడ్డి జెండావిష్కరణ చేశారు. రణధీరపురం పంచాయతీలోని రవితేజ టెక్నోస్కూల్లో డైరెక్టర్ రవి జెండా ఆవిష్కరించారు. విఆర్‌ఒ భూపతి ఆచారి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. శ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఎమ్‌డి డాక్టర్ శశిధర్‌రెడ్డి ప్రశంసాపత్రం అందుకున్నారు. ఎస్వీసీయాలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి జెండా ఎగురవేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్ వద్ద అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి బాలచంద్ర, కోశాధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో సిఐ శ్రీనివాసు పాల్గొన్నారు.



■ సర్వే డిపార్టుమెంట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్‌కె తౌసిద్ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ పివి జయరాజ్ అభినందనలు తెలిపారు.

■ గూడూరు ఏడో అదనపు జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. గూడూరు ఆర్డీవో కార్యాలయంలో శాసనసభ్యులు వరప్రసాద్‌రావు జెండా ఆవిష్కరించారు. ఎంఎల్‌సి మేరిగ మురళీధర్, ఆర్డీవో కిరణ్‌కుమార్, తహశీల్దార్ బాల లీలారాణి పాల్గొన్నారు.

■ వడమాలపేట మండలం బొమ్మరాజపురం గ్రామ పంచాయతీలోని జిల్లా ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుబ్రమణ్యంరాజు అధ్యక్షతనసర్పంచి ఆర్.మణిరాజు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులకు ఉచితంగా నోట్‌పుస్తకాలు, బ్యాగులు అందజేశారు.



■ శ్రీకాళహస్తి వైసిపి, ఎంవివై, ఆర్డీవో, ఆలయ పరిపాలనా భవనాల వద్ద ఎంఎల్‌ఎ బియ్యపు మధుసూదన్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ట్రస్టుబోర్డు ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఆర్డీవో రామారావు, ఎంవివో దామోదరం పాల్గొన్నారు. కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి జాతీయ జెండా ఆవిష్కరించారు. టిడిపి కార్యాలయంలో అధ్యక్షులు విజయ్‌కుమార్, జనసేన కార్యాలయంలో ఇన్‌ఛార్జి కోటా వినుత జెండా ఆవిష్కరణ చేశారు. ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు వంద మీటర్ల జాతీయ జెండాను ఊరేగించారు. ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షులు కామేష్ జెండావిష్కరణ చేశారు. ఎంజిఎం స్కూల్లో డైరెక్టర్ మయూర్ పాల్గొన్నారు.

■ బాలాయపల్లిలో ఎంపిపి గూడూరు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. జయంపు పిఎసిఎస్ కార్యాలయంలో అధ్యక్షులు వెందోటి కార్తీక్‌రెడ్డి జెండావందనం చేశారు.

■ తిరుచానూరు విద్యానికేతన్ స్కూలు ఆవరణలో ఛైర్మన్ అమిలినేని మధు, కరస్పాండెంట్ దివ్యాచౌదరి, హెడ్‌మాస్టర్ బాబునాయుడు పాల్గొన్నారు.

■ చిన్నగొట్టిగల్లులో తహశీల్దార్ లోకేశ్వరి, ఎంపిపి యుగంధర్‌రెడ్డి, ఎంపిడిఒ దేవేంద్రబాబు, భాకరాపేట ఎస్‌ఐ ప్రకాష్, గీతాంజలి స్కూలు గిరికుమార్, నారాయణ స్కూలు మోహన్, సాయిరాం స్కూలు జనార్ధన్‌రెడ్డి జెండాలను ఎగురవేశారు.

■ ఏర్పేడులో తహశీల్దార్ శివప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. మర్రిమంద వృద్ధాశ్రమంలో మాజీ ఎంపిటిసి షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో చీరలు, పంచెలు, టవల్స్, స్వీట్లు పంచిపెట్టారు. మేర్లపాకలో వైఎస్‌ఆర్‌సిపి ఇన్‌ఛార్జి పవిత్రారెడ్డి, సర్పంచి గంగాధర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.

■ శ్రీకాళహస్తి రూరల్ ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో జడ్‌పిటిసి వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పుత్తూరులో... కెకెసి కళాశాలలో ఛైర్మన్ కె.కుప్పయ్యశెట్టి, వైస్ ఛైర్మన్ నరసింహారావు ఆధ్వర్యంలో జరిగింది. **పాకాలలో..** జడ్‌పిటిసి నంగా పద్మజారెడ్డి, ఎంపిపి లోకనాథం, సర్పంచి కస్తూరి పాల్గొన్నారు.

■ తమిళనాడు వేలూరులోని నరువి ఆస్పత్రిలో ఛైర్మన్ డాక్టర్ జీవి సంపత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వైస్‌ఛైర్‌పర్సన్ అనితా సంపత్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పాల్‌హెన్రీ, సూపరింటెండెంట్ జాకబ్ జోస్, సిఒఒ మణిమారన్ పాల్గొన్నారు.

■ తిరుపతి భవానీనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర చిల్డ్రన్స్ హైస్కూల్లో స్వాతంత్ర్య సమరయోధుల చెట్టును ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. హెడ్ మిసెస్ మాధవి, కరస్పాండెంట్ కెఎస్ వాసు పాల్గొన్నారు.

■ రేణిగుంట మండలంలోని విప్పమానుపట్టెడలో సర్పంచి లక్ష్మీపతిరెడ్డి పాల్గొన్నారు. ఉపాధ్యాయురాలు మేరీ పద్మకుమారి, సచివాలయ సెక్రటరీ సాయి మురళి పాల్గొన్నారు.

■ పుత్తూరు శేషసాయి పాఠశాల ఆవరణలో డైరెక్టర్స్ డాక్టర్ కె.రమేష్, ఎస్‌వి సుబ్బయ్య, డి.జయప్రకాష్, కెఎస్ మనోజ్, వైవి శారద నరసింహన్ పాల్గొన్నారు. మున్సిపల్ ఛైర్మన్ జయప్రకాష్‌జెండా ఎగురవేశారు.

■ దొరవారి సత్రం బీసీ గురుకుల పాఠశాలలో, తహశీల్దార్ కార్యాలయంలో, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు. కృష్ణాపురం గ్రామ సమీపాన ఉన్న మహెర్ ఆశ్రమంలోనూ డైరెక్టర్ లూసీ కురియన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

■ బివిఎన్ కండ్రిగలో ఎంపిడిఒ డివి నరసింహారావు, తహశీల్దార్ శివయ్య, ఎన్జీవో రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో జరిగింది.

■ పెళ్లకూరులో ఎస్‌ఐ సిహెచ్ కృష్ణారెడ్డి, దొరవారిసత్రం ఎస్‌ఐ తిరుమలరావు జెండాలను ఎగురవేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


■ తిరుచానూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచి రామచంద్రారెడ్డి జెండా ఎగురవేశారు.

విశ్వ విద్యాలయాల్లో...

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ఆచార్య భారతి, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ రజిని ఆధ్వర్యంలో వర్సిటీ గ్రౌండ్లో జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో ప్రిన్సిపల్ ఆచార్యకే మహదేవమ్మ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠంలో ఉపకులపతి ఆచార్య కష్ణమూర్తి ఆధ్వర్యంలో పరిపాలన భవనం ఎదుట జరిగింది. పశువైద్య విశ్వవిద్యాలయంలో ఇన్చార్జి రిజిస్ట్రార్, విస్తరణ అధికారి ఆచార్య వెంకట నాయుడు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల లో కళాశాల అధ్యక్షులు డాక్టర్ సి భువనేశ్వరి నేతత్వంలో జరిగింది. శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో వీసీ ఆచార్య కె.రాజారెడ్డి పాల్గొన్నారు. శ్రీ వేంకటేశ్వర వేద విశ్వ విద్యాలయంలో ఉప కులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి పాల్గొన్నారు. ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ నారాయణమ్మ పాల్గొన్నారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అధ్యక్షులు డాక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు. వ్యవసాయ కళాశాలలో డీన్ డాక్టర్ జి.ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

■ తొట్టంబేడులో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి ఉన్నం నిర్మల వాసుదేవనాయుడు పూలమాల వేసి స్మరించుకున్నారు.

■ స్వాతంత్ర్యోద్యమంలో వెంకటగిరికి చెందిన 18 మంది జాతిపిత గాంధీ మహాత్మాగాంధీతో కలిసి ఉద్యమంలో పాల్గొన్న వారి కుటుంబ సభ్యులను మున్సిపల్ కార్యాలయంలో సన్మానించారు. ఛైర్‌పర్సన్ నక్క భానుప్రియ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ కన్వీనర్ ఢిల్లీ బాబు, నక్క వెంకటేశ్వర్ రావు, వైస్ ఛైర్మన్ లు ఉమామహేశ్వరి పాల్గొన్నారు.



■ కోటలో గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి పాల్గొన్నారు. బిఆర్ అంబేద్కర్ యూత్ సభ్యులు మీజూరు చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు.

■ రేణిగుంట రోడ్డులోని చదలవాడ కృష్ణతేజ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆవరణలో ఛైర్మన్ డాక్టర్ చదలవాడ క్రిష్ణమూర్తి, గడ్డం సుమలత, జెట్టి కవిత, జెట్టి సతీష్‌కుమార్, డాక్టర్ భాస్కర్ పాటిల్ పాల్గొన్నారు.



స్వాతంత్ర్య ఫలాలు సామాన్యులకు అందాలి: సిఐటియు



సిఐటియు కార్యాలయంలో.. తిరుపతి జిల్లా కార్యాలయంలో మంగళవారం ఉదయం జాతీయ పతాకావిష్కరణ జరిగింది. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, రాష్ట్ర కార్యదర్శి నూర్‌అహ్మద్ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య ఫలాలు సామాన్యులకు అందేవరకూ పోరాడాలని పిలుపునిచ్చారు. జాతీయోద్యమ స్ఫూర్తిని పాలకులు ధ్వంసం చేశారన్నారు. కులమతాలకు అతీతమైన భారతావని అమరుల ఆకాంక్షని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు టి.సుబ్రమణ్యం, జయచంద్ర, వేణుగోపాల్, బాలాజీ, వివిఎస్ మణ్యం పాల్గొన్నారు.




వెంకటగిరిలో... ఎస్సీ బాలుర ఫోర్త్ హాస్టల్లో సిఐటియు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. పాటల పోటీలు, మిమిక్రీ, డైలాగ్ తదితర పోటీలు నిర్వహించారు. నాయకులు వడ్డిపల్లి చెంగయ్య, ఎ.మంజుల మాట్లాడుతూ పిల్లలందరూ చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. వార్డెన్ కిషోర్ పాల్గొన్నారు.



విద్యార్థులకు బాలోత్సవ్ బహుమతుల ప్రదానం

రేణిగుంటలో... వేమనవిజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో జాతీయజెండాను బాలోత్సవం గౌరవాధ్యక్షులు టెంకాయల దామోదరం ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని తిరుపతి బాలోత్సవం ఆధ్వర్యంలో తిరుపతి, రేణిగుంటలోని 25 ప్రభుత్వ, మున్సిపల్, టీటీడీ ఉన్నత పాఠశాల లందు సీనియర్ ,జూనియర్ విభాగాలుగా వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. విజేతలకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి బాలోత్సవం నాయకులు మల్లారపు నాగార్జున, నడ్డి నారాయణ , రెడ్డెప్ప ,గురునాధం , నెమలేటి కిట్టన్న , మునిరామయ్య ,ఓ.వెంకట రమణ, శివానందం , పద్మజ ముఖేష్ , తహసున్నీషా ,కడివేటి మునిరత్నం పాల్గొన్నారు.


గూడూరులో...


తిరుపతి ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న మేనేజర్ సిఎస్ ప్రసాద్,




టిటిడిలో ఉత్తమ అధికారులకు...

టిటిడి ఉద్యోగులకు శ్రీవారి వెండి డాలర్

తిరుపతి సిటి : తిరుపతి టీటీడీ పరిపాలనా భవనంలో భారత స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఇక్కడి పరేడ్ మైదానంలో టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. భద్రతా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఎవిఎస్‌వో కె.శైలేంద్రబాబు పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించారు. విధుల్లో ఉత్తమసేవలు అందించిన వివిధ విభాగాలకు చెందిన 30 మంది అధికారులు, 219 మంది ఉద్యోగులకు, ఎస్వీబీసీలో ఏడుగురు ఉద్యోగులకు ఐదు గ్రాముల శ్రీవారి వెండి డాలర్, ప్రశంసాపత్రం అందజేశారు. అదేవిధంగా ఉద్యోగుల పిల్లలకు సంబంధించి ఇంటర్లో ప్రతిభ కనబరిచిన 26 మంది విద్యార్థులకు 2,116, 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన 32 మంది విద్యార్థులకు 1,116నగదు బహుమతులు అందజేశారు.

18 లోపు టిటిడి ఉద్యోగులకు ఇంటిస్థలాలు

ఉద్యోగులు అంతర్గత ఇబ్బందులు వీడి ఐకమత్యంగా పాలకమండలికి సహకరించాలని టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మం పాల్గొన్నారు. సెప్టెంబర్ 18కల్లా వడమాలపేట వద్ద టిటిడి ఉద్యోగులకు ఇంటి స్థలాలను మంజూరు చేయనున్నట్లు చెప్పారు. అవసరమైతే మరో వంద ఎకరాలను ప్రభుత్వం నుంచి సేకరిస్తామని చెప్పారు.



మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



ప్రజాశక్తి-వెంకటగిరి: మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో వెంకటగిరి పట్టణంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పర్మినెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు పట్టించుకోకపోవడంతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు వెంకటగిరి మండల అధ్యక్షులు మంజుల, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు పట్టణ కార్యదర్శి ఎస్ ప్రసాద్, అధ్యక్షులు వెంకటయ్య, మోహన్, లక్ష్మీ పాల్గొన్నారు.

ఎస్‌పిఎంవివిని క్లైమేట్ హబ్‌గా మార్చండి



ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మొట్టమొదటి క్లైమేట్ హబ్‌గా తయారు చేసేందుకు అవకాశాలు ఉన్నాయని వాషింగ్టన్ డాక్టర్ మహిళా విశ్వవిద్యాలయంలో పర్యావరణం, సమాజ సుస్థిరత అంశంపై కార్యశాలను నిర్వహించారు. వైస్ ఛాన్సలర్ ప్రొ.డి.భారతి క్లైమేట్ యాక్షన్‌పై సంక్షిప్త నివేదికను అందజేసి, 2050 నాటికి నికర జీరోను సెట్ చేస్తామని, జాతీయ సోలార్ మిషన్, వాటర్ మిషన్ వాతావరణ చర్యలలో కీలకమైనవని ఆమె వివరించారు. ఎస్‌పిఎంవివి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజిని పర్యావరణం స్నేహపూర్వక చొరవ అని చెప్పారు. విశ్వవిద్యాలయంలో అమలు చేయడం, అలాంటి చర్యల కారణంగా తాము న్యాక్-ఎం పొందామన్నారు. మాజీ రిజిస్ట్రార్, కార్బన్ న్యూట్రాలిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డి.ఎమ్.మమత, డాక్టర్.బార్ట్ ఫిషర్ గురించి పరిచయం చేశారు. వాక్సన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ఇందిరా దాస్ అసోసియేట్ ప్రొఫెసర్ సుస్థిరతపై ప్రసంగించారు. వైస్ ఛాన్సలర్, గౌరవ అతిథి, క్రెస్ట్ టీమ్ ని సత్కరించారు. కార్యక్రమంలో డీన్స్, హెచ్‌వోడీలు, మాజీ డీన్‌లు, ఫ్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు అరికట్టాలి



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని... దాడులు అరికట్టాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా నాయకులు వెంకటేశులు, దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నందయ్య మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ప్రభుత్వాలు మారినా దళితుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దళితులకు తితిదేలో ఈవోగా, ఛైర్మన్‌గా దళితులకు ఇవ్వకుండా వివక్ష చూపడం సరికాదన్నారు. ఇప్పటికైనా దళితులకు అన్ని అవకాశాలు కల్పించాలని, దళితులపై దాడులను అరికట్టాలని.. కుల వివక్షను విడనాడాలని అన్నారు. లేనిపక్షంలో అన్ని దళిత సంఘాలతో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పురుషోత్తం, వెంకటేష్, రామలింగం, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడి.. పోలీసులకు ఫిర్యాదు



ప్రజాశక్తి-బాలాయపల్లి : మండలంలోని అంబలపూడి గ్రామంలోని ప్రభుత్వ భూమిని గత పదేళ్లగా అదే గ్రామానికి చెందిన కొందరు దళితులు సాగు చేసుకుంటున్నారు. సోమవారం గుండాల పణి తాను సాగు చేసుకుంటున్న వ్యవసాయ పొలంలో జేసీబీతో చదును చేస్తుండగా అదే గ్రామానికి చెందిన అశోక్ కత్తులతో దాడి చేశాడు. దీంతో పలువురు గాయపడ్డారు. మంగళవారం వ్యవసాయ రైతు కూలీ సంఘం, కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో పోలీసులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ రైతు కూలి సంఘం నాయకుడు జోగి శివకుమార్, కుల వివక్ష పోరాట సమితి నాయకుడు అడపాల ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ భూమిని భూమిలేని పేదల సాగు చేసుకుంటే ఇలా దాడి చేస్తారా అని ఆరోపించారు. ఎప్పటినుంచో సాగు చేసుకుంటున్న భూమిని అశోక్‌కు ఎలా వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల సాగు చేసుకున్న భూమికి భూములు జోలికి వస్తే ఊరుకునేది లేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో కులవివక్ష పోరాట సమితి నాయకులు సురేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఉచిత వైద్యసేవలు



ప్రజాశక్తి-వెంకటగిరి: జర్నలిస్టులకు తన వంతు సాయం చేస్తానని.. డాక్టర్ మస్తాన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన పాల కేంద్రంలోని తన కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో ఆర్థోపెడిక్, జనరల్ వైద్య నిపుణులు అందుబాటులో ఉంటామన్నారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కుక్కల స్వైర విహారం

ప్రజాశక్తి-తిరుచానూరు: తిరుచానూరులో కుక్కల బెడద అధికంగా ఉంటోంది. వీధుల్లో విచ్చలవిడిగా తిరుగుతూ పాదచారులను వెంటపడి కరవడంతో భయాందోళనకు గురవుతున్నారు. స్థానిక ముత్తునగర్‌లో కేటరింగ్ పనులు చేసుకుంటున్న శ్రీనివాసన్ అనే వ్యక్తిని మిద్ది పైకియ వెళ్లి కరవడంలో గ్రామస్థుల్లో భయం మొదలైంది. పంచాయతీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రక్తదాతలు నవజీవన స్ఫూర్తి ప్రదాతలు

ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : రక్తదాతలే నవజీవన స్ఫూర్తి ప్రదాతలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కొనియాడారు. రక్తపు రంగు మనుషులంతా ఒకటేనని చాటి చెబుతుందని, రక్తపు బొట్టుతో మనుషుల ప్రాణాలను నిలబెట్టవచ్చని తెలిపారు. స్థానిక ఏడుగంగమ్మల గుడి ఆవరణలో భారత 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్రం సంయుక్తంగా మంగళవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. రక్తదానం చేసేందుకు శిబిరం వద్దకు స్వచ్ఛందంగా వచ్చిన పాత్రికేయులను, పలువురు యువకులను ఈ సందర్భంగా అభినందించారు. రక్తదానం ప్రాణ దానంతో సమానమని ఎమ్మెల్యే అన్నారు. ఆపద కాలంలో సమయానికి రక్తం అందక ఎంతోమంది అమాయకుల ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి వారికి రక్తదాతలు పునర్జన్మను ప్రసాదిస్తున్నారని కొనియాడారు. ఆపదలో ఉన్న వారిని రక్షించేందుకు పూనుకున్న శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్రం, శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి, తిరుపతి రుయా ఆసుపత్రి, యువతరం సేవా సమితి సిబ్బందిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లను అందజేశారు. బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్, ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు, పలువురు పట్టణ ప్రముఖులు రక్తదాన శిబిరాన్ని సందర్శించి అభినందించారు. సుమారు 60 మంది శిబిరంలో రక్తదానం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కామేష్, సీనియర్ పాత్రికేయులు రమణ, వీసీ వెంకటయ్య, జనార్ధన్ రెడ్డి, రవి, శేఖర్, బి.చంద్రశేఖర్, హరీష్, బాలు, దిలీప్, మెహర్, బాలచంద్ర, హరి, చాన్ బేగం, ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్రం నిర్వాహకుడు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పేడు : యువ సమాజ్ నిర్మాణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పేడులో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య, రక్తదాన శిబిరం కార్యక్రమం విజయవంతమైందని ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ గానుగ పెంట రమేష్, అధ్యక్షులు వెంకటేశ్వర్లు తెలిపారు. 25 మందికి రక్తదాతలు రక్తదానం చేశారు. సంస్థ సభ్యులు పవన్, మునీంద్ర, మహేష్, అశోక్, నవీన్, బాబు, వెంకటాద్రి, గుణశేఖర్, వంశీ, తులసీరామ్, వెంకటేష్, సెల్వం, నాని, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆచార్య జాన్ సుష్మాకు జీవిత సాఫల్య పురస్కారం



ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగానికి చెందిన ఆచార్య జాన్ సుష్మాకు జీవితకాల సాఫల్య పురస్కారం లభించింది. రాంకో అకడమిక్ అండ్ రీసెర్చ్ సంస్థ బోధన పరిశోధన, విస్తరణ రంగాల్లో విశేష కషి చేసిన వారికి ఏటా గుర్తించి మహిళలకు ఈ పురస్కారాన్ని అందజేస్తారు. ఇందులో భాగంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని బయోటెక్నాలజీ విభాగానికి చెందిన ఆచార్యులు జాన్ సుష్మ ఆ సంస్థ అందించే జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపికయ్యారు. చెన్నైలో నిర్వహించిన అవార్డు ప్రదాన సభలో అవార్డులను స్వీకరించారు. జీవిత సాఫల్య పురస్కారం అవార్డు రావడం పట్ల వర్సిటీ ఉపకులపతి ఆచార్య డి. భారతి, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజిని, బయోటెక్నాలజీ విభాగాధిపతి, అధ్యాపకులు, పరిశోధకులు, అభినందనలు తెలిపారు.

జయశ్యామ్ పుట్టినరోజు వేడుకలు



ప్రజాశక్తి- శ్రీకాళహస్తి : ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు, వైసీపీ పట్టణ యువత అధ్యక్షుడు బుల్లెట్ జయశ్యామ్ రాయల్ పుట్టినరోజు వేడుకలు రేణిగుంట అభయ క్షేత్రంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతుల సమక్షంలో జయశ్యామ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ప్రత్యేక ప్రతిభావంతులకు అన్నదానం చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో కూడా పలుచోట్ల అన్నదానం చేశారు.

అందరి సహకారంతో వినాయక చవితి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: అందరి సహకారంతో ఈనెల 19న వినాయక చవితి వేడుకలను నిర్వహించుకుందామని.. ఈసారి వినాయక చవితి పండుగను పురస్కరించుకుని నగరంలో జరుగుతున్న అభివద్ధి పనులను అందుబాటులోకి తీసుకురావాలని ఉత్సవ కమిటీ ప్రతినిధులు అధికారులను కోరారు. పర్యావరణహితమైన మలినం చిమ్మేరసాయనాలతో కాకుండా మట్టి బొమ్మలను ప్రతిష్టించి పూజించే విధంగా సంకల్పం తీసుకోవాలని ఉత్సవ కమిటీ పిలుపునిస్తోంది. సమావేశంలో కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, కరాటే శ్రీనివాస్, వూకా విజయ్ కుమార్, గుండాల గోపీనాథ్, ఆర్ సి మునికష్ణ, ఎస్వీఎం వెంకటేష్,, బై అండ్ సేవ్ మధు, కొత్తపల్లిఅజయ కుమార్ , చెన్నం నవీన్, గోపి ప్రసాద్, సాయి ప్రసాద్, మణికంఠ వాసు, నాగరాజు, మని ,ప్రశాంతి రాజు, పార్థసారథి, తిరుమల మధు, భాస్కర్ నాయుడు, శరత్ ,శ్యామ్ కుమార్, దామా కళ్యాణ్, పెరుగు వెంకటేష్,హేమాద్రి, సుబ్రహ్మణ్యం రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి - ఓజిలి : మండల కేంద్రంలోని బీసీ కాలనీలో పూరి గుడిసెలో నివాసముంటున్న అనిగాని బుజ్జయ్య ఇల్లు మంగళవారం అగ్నికి ఆహుతి అయింది. మధ్యాహ్నం సమయంలో ఇంట్లో వంట చేస్తుండగా నిప్పురవ్వలు ఎగిసిపడి పూరి కప్పుకు అంటుకుంది. ఒక్కసారిగా మంటలు ఎగసిపడి కళ్ల ఎదుట అగ్నికి ఆహుతి అవుతుండటంతో ఇంటి నుండి పరుగులు పెట్టి రోడ్డున పడ్డారు. ఇంట్లో ఉన్న సామాగ్రి బీరువా, ఫ్రిడ్జ్, మోటార్ వాహనం, దాచుకున్న బంగారంతో పాటు ఇతర సామాగ్రి పూర్తిగా కాలిపోయిందని బాధితులు కన్నీటి పర్వతం అయ్యారు. సమాచారం తెలుసుకున్న ఓజిలి పోలీసులు , అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేసేందుకు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని అధికారులను వేడుకుంటున్నారు.



తిరుపతి లో షావోమి మొబైల్ షోరూం ప్రారంభం



ప్రజాశక్తి తిరుపతి సిటీ: తిరుపతిలో అంజన మొబైల్స్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన షావోమీ ఎక్స్క్లూజివ్ మొబైల్ షోరూమ్ ను తిరుపతి నగర పాలక మేయర్ డాక్టర్ శిరీష మంగళవారం ప్రారంభించారు. స్థానిక అన్నమయ్య సర్కిల్లోని కేవియర్ జువెలర్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన షోరూమ్ వద్ద ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎంఐ 5జి మొబైల్ ఫోన్ ను కేవలం 12 వేల రూపాయలకే నూతన షోరూం వారు అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు.మంచి ఫీచర్స్ గల మొబైల్ ఫోన్లు ఈ షో రూమ్ లో లభిస్తాయని,తిరుపతి వాసులతో పాటు చుట్టుపక్కల వారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. షావోమి ఎక్స్క్లూజివ్ షోరూం అధినేతలు లోకేష్ రెడ్డి,అంజలి మాట్లాడుతూ మా షాప్ నందు అన్ని రకాల మొబైల్ ఫోన్లు అతి తక్కువ ధరకే లభిస్తాయి అన్నారు.మొబైల్ ఫోన్స్ తో పాటు స్మార్ట్ టీవీలు,లాప్టాప్ లు, ట్యాబులు,బ్లూటూత్లు, పవర్ బ్యాంక్ తదితరవి లభిస్తాయన్నారు. దీనిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మోహన్ యాదవ్,ఎమ్ఐ ప్రతినిధులు చంద్రశేఖర్, కిషోర్,డిస్ట్రిబ్యూటర్ జయరామ్,అంజన మొబైల్స్ టీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పులి రామచంద్ర పుట్టినరోజు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : టౌన్ బ్యాంక్ మాజీ వైస్ ఛైర్మన్, దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పులిరామచంద్ర జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక చాముండేశ్వరీ దేవి ఆలయం వద్ద కేక్ కట్ చేసి రామచంద్రకు శుభాకాంక్షలు తెలియజేశారు.

వైద్య విద్యార్థుల ఘర్షణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాలలో జూనియర్ సీనియర్స్ వైద్య విద్యార్థుల మధ్య మంగళవారం ఘర్షణ చోటుచేసుకుంది. ఇద్దరు సీనియర్ విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడంతో ప్రస్తుతం రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసుల కథనం మేరకు... ఎస్వీ యూజీ హాస్టల్ లో మంగళవారం తెల్లవారుజామున 2018 సంవత్సరానికి చెందిన బ్యాచ్ విద్యార్థులు నందలూరు మహేష్, పలమనేరు చెందిన ప్రవీణ్ పై , 2019 సంవత్సరానికి చెందిన బ్యాచ్ విద్యార్థి వెంకటగిరి కి చెందిన కాన్యూర్ గణేష్ దాడికి పాల్పడ్డాడు. గణేష్ అనే విద్యార్థి ఆవేశంతో సీనియర్ల గది వద్దకు చేరుకొని మహేష్ అనే మెడికల్ విద్యార్థిని దాడి చేసి సర్జికల్ బ్లేడ్ తో గొంతుకోసి, తలపై స్టంపు తో దాడి చేశాడు. పక్కనే ఉన్న పలమనేరు కు చెందిన ప్రవీణ్ తలపైనా క్రికెట్ స్టిక్ తో దాడి చేసి, గణేష్ అక్కడి నుంచి పరారయ్యాడు. రక్త గాయాలతో అల్లాడుతున్న విద్యార్థులను, తోటి విద్యార్థులు హుటాహుటిన తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. రుయా ఆసుపత్రి లో వైద్యులు మహేష్ కు ఆపరేషన్ చేశారు. అయినా ప్రస్తుతం ఆ విద్యార్థి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ప్రవీణ్ అనే విధ్యార్థి తలకి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న వెస్ట్ పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకుని అక్కడ పరిస్థితులను పరిశీలించారు. దాడికి పాల్పడిన విద్యార్థుల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీనియర్, జూనియర్ వైద్య విద్యార్థుల మధ్య ర్యాగింగ్ విషయమై గొడవ చోటుచేసుకుందని, ఓ అమ్మాయి వ్యవహారమై గతంలో సీనియర్స్ గణేషుని ముందలించడంతో కక్ష పెంచుకొని దాడి చేశాడని, రకరకాల కథనాలు గుసగుసలాడుతున్నాయి. నిజ నిజాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉంది.

రేషన్ బియ్యం విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: రేషన్ బియ్యాన్ని విక్రయిస్తే కఠిన చర్యలు తప్ప వని తహశీల్దార్ కుమారస్వామి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 37 రేషన్ షాపుల ద్వా రా ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన ప్రజలకు రేషన్ బియ్యాన్ని ఇస్తుం డగా వాటిని కొందరు సద్వినియోగం చేసు కోకుండా అక్రమంగా అమ్మేస్తున్నట్లు ఆరోపణలు వస్తు న్నాయన్నారు. ఒక వేళ ఎవరైనా అక్రమంగా విక్రయిస్తూ పట్టుబడితే వారి రేషన్ కార్డు రద్దు చేసి, వా రికి ప్రభుత్వ పథకాలు రాకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



ప్రజాశక్తి-ఏర్పేడు: ఏర్పేడు -రేణిగుంట రైల్వే స్టేషన్ల మార్గంలోని కష్ణాపురం వద్ద ఓ గుర్తు తెలియని శవాన్ని రైల్వే పోలీసులు గుర్తించారు. మతుడు రైలులో ప్రయాణిస్తూ అదుపుతప్పి కింద పడి మతి చెందినట్లు రైల్వే పోలీసులు భావిస్తున్నారు. మతుని జేబులో ఎలాంటి రైల్వే టిక్కెట్లు గాని ఇతర గుర్తింపు కార్డులు గాని లేకపోవడంతో మృతుడికి సంబంధించిన వివరాలు తెలియడంలేదని రైల్వే పోలీసులు తెలిపారు.

ఘనంగా జయప్రకాష్ పుట్టినరోజు



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ప్రముఖ వ్యాపారి జయప్రకాష్ (జేపీ) పుట్టినరోజు వేడుకలు మంగళంలో మంగళవారం ఘనంగా జరిగాయి. రాజకీయాలకతీతంగా నాయకులు, పెద్ద సంఖ్యలో యువత తరలివచ్చి జయప్రకాష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

తిరుచానూరు ఎనిమిదో వార్డు ఏకగ్రీవం



ప్రజాశక్తి-తిరుచానూరు: తిరుచానూరు ఎనిమిదో వార్డు మెంబర్‌గా సుప్రియ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సర్పంచ్ రామచంద్రారెడ్డి, శివాలయం ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. వారి సమక్షంలో అధికారంగా ప్రకటించి ధ్రువపత్రాన్ని అందించారు.

రోగులకు పండ్లు పంపిణీ



ప్రజాశక్తి-తిరుపతి సిటీ: స్విమ్స్ అస్పత్రిలోని వివిధ విభాగాలలో చికిత్స పొందుతున్న పేషంట్లకు టిటిడి జేఈవో, స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి సదా భార్గవి పండ్లు పంపిణీ చేశారు. ఆరోగ్య పరిస్థితిని పరామర్శిస్తూ త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యవంతులుగా కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్.రామ్, ఆర్.ఎం.ఓ. డాక్టర్ కోటిరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ నర్సింగ్ ప్రభావతి, చీఫ్ డైటిషియన్ సునీతాదేవి. ఎ.డి. (పి.ఆర్) వి. రాజశేఖర్, మెడికో సోషల్ వర్కర్ ప్రసాద్, స్విమ్స్ నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహిత్‌కు ఎంబీబీఎస్ సీటు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డిపల్లి సురేష్ కుమారుడు రెడ్డిపల్లి స్నేహిత్ ప్రముఖ నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. స్నేహిత్ విజయవాడ శ్రీ చైతన్య కాలేజీలో చదువుతూ నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించారు. దీంతో స్నేహిత్ కు నంద్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉచితంగా ఎంబీబీఎస్ సీటు దక్కింది. తమ కుమారుడికి నంద్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉచితంగా సీటు దక్కడంపై రెడ్డిపల్లి సురేష్ హర్షం వ్యక్తం చేశారు.



జాతీయభావం పెంపొందించుకోవాలి



ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: ప్రతిఒక్కరూ దేశభక్తి, జాతీయ భావం పెంపొందించుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు ఆరని ప్రతిమ తెలిపారు. మంగళవారం బుచ్చినాయుడుకండ్రిగలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆమె ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి నా దేశం కార్యక్రమంలో శిలాఫలకం ఆవిష్కరించి భారతదేశాన్ని నిర్మించడంలో తమ వంతు పాత్ర పోషిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహులు, ప్రధానోపాధ్యాయులు రమణయ్య, ఉప సర్పంచ్ మునిరాజా, ఏపీవో భానుప్రియ, గ్రామస్థులు పాల్గొన్నారు.

దుర్గంధ భరితంగా ఓజిలి ప్రధాన కూడలి



ప్రజాశక్తి - ఓజిలి : మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద దుర్గంధంతో చిరు వ్యాపారులు అగచాట్లు పడుతున్నారు. ఓజిలి బస్టాండ్ సమీపంలో పందుల పెంపకం దారులు నలుమూలల నుండి సేకరించిన వ్యర్థ పదార్థాలను పందుల కోసం చెరువు సమీపంలో పందులకు ఆహార పదార్థాలను వెదజల్లడంతో పరిసర ప్రాంతం దుర్గంధ భరితంగా మారింది. పొట్టకూట కోసం చిరు వ్యాపారులు వివిధ వ్యాపారాలు చేసుకుంటున్నారు. చిరు వ్యాపారదారుల రుచికరమైన ఆహార పదార్థాలకు అలవాటు పడ్డ వంట ప్రేమికులు రుచి పక్కన పెట్టి పరిసర ప్రాంతంలో నుంచి వస్తున్న దుర్గంధంతో ముక్కున వేలు వేసుకొని తిరుగు పయనమవుతున్నారు. దీంతో చిరు వ్యాపారులు నష్టాలను చవి చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వాపోతున్నారు. పందులను గ్రామ పరిసర ప్రాంతాల్లో సంచరించకుండా చర్యలు చేపట్టవలసిన పంచాయతీ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్త పరుస్తున్నారు. గ్రామ సమీపంలో పందులకు నిషేధం ఉన్నప్పటికీ యధావిధిగా పందుల పెంపకం దారులు గ్రామాల్లో విడిచి పెట్టి అధికారులకు సవాలు విసురుతున్నప్పటికీ అధికారుల్లో మొద్దు నిద్ర వీడడం లేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.గ్రామంలో పందులు సంచరించకుండా చర్యలు చేపట్టాలని ఇప్పటికే పలుమార్లు గ్రామస్థులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ కూడా ప్రజల ఫిర్యాదులను బుట్ట దాఖలు చేయడం తప్ప ప్రజా సమస్యపై దష్టి సారించాల్సిన అధికారులు చర్యలు చేపట్టిన దాఖలాలు లేవని గ్రామస్తులు ఆరోపణలు వ్యక్తపరుస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పొట్టకూటికోసం జీవిస్తున్న చిరు వ్యాపారస్తుల ఆవేదనను గ్రహించి తగు చర్యలు చేపట్టాలని చిరు వ్యాపారదారులు కోరుకుంటున్నారు.